| 2. | Rationale for demerger | The demerger and vesting of the General Insurance Business (as referred above) of Bharti AXA into ICICI Lombard, results in the following benefits:<br>(i) Demerger of the General Insurance Business and consolidation with ICICI Lombard will help expand the business of ICICI Lombard in the growing Indian market thereby creating greater value for the shareholders/ stakeholders of both Bharti AXA and ICICI Lombard;<br>(ii) Demerger of the General Insurance Business and consolidation with ICICI Lombard would aid in future growth of premiums by leveraging on the distribution strength and capabilities;<br>(iii) The Scheme is beneficial for and in the interest of the policyholders as the demerger creates a more robust and financially strong resultant entity that can offer a wider product suite, more access points and comprehensive services to customers post completion of the Scheme;<br>(iv) The increased knowledge, experience and expertise is expected to improve business operations and thereby improve overall customer satisfaction;<br>(v) Demerger of the General Insurance Business and consolidation with ICICI Lombard is expected to create greater economies of scale thereby lowering the average costs and enhancing company profitability, which directly benefits shareholders and policyholders; and<br>(vi) Demerger of the General Insurance Business and consolidation with ICICI Lombard is expected to bring in greater efficiency in funds management and unfettered access to cash flow generated by the business which can be deployed more efficiently to fund organic and inorganic growth opportunities. |
| 3. | Appointed Date | The Appointed Date for the Scheme is April 1, 2020. |
| 4. | Effective Date | Subject to fulfilment of the conditions precedent specified in the Scheme, the Scheme shall become effective on such date as may be specified by the IRDAI in its final approval for the Scheme in terms of the IRDAI (Scheme of Amalgamation and Transfer of General Insurance Business) Regulations, 2011 |
| 5. | Effectiveness of the Scheme | Subject to the sanction of the Scheme, the Scheme shall become effective from the Appointed Date but shall be operative from the Effective Date, and the General Insurance Business will be demerged from Bharti AXA into ICICI Lombard on a going concern basis. |
| 6. | Consideration & Changes in Shareholding Pattern | As consideration for the demerger, the shareholders of Bharti AXA as on the Record Date (August 21, 2020) i.e. Bharti General Ventures Private Limited ("**Bharti**") and Société Beaujon ("**AXA**") shall be issued and allotted equity shares of ICICI Lombard of INR 10 each fully paid up under the Scheme, as follows:<br>**Bharti**: 1,82,35,659 equity shares<br>**AXA**: 1,75,20,535 equity shares |
| 7. | Assets & Liabilities | (i) The assets and liabilities of the General Insurance Business of Bharti AXA, as more particularly set out in the Scheme (including liabilities with respect to certain listed and unlisted non-convertible debentures ("**NCDs**") issued by Bharti AXA), shall be assumed by ICICI Lombard on and from the Effective Date.<br>(ii) Bharti AXA issued the NCDs after having received requisite approvals from IRDAI.<br>(iii) In this regard, as part of the Scheme, the obligation of Bharti AXA to its existing NCD holders (together with the underlying liabilities thereof) shall be transferred to ICICI Lombard on their existing terms. |
| 8. | Protection of Policy Holders Interest | (i) The interest of the policyholders is paramount and shall be protected during the entire process leading up to demerger and thereafter. Till the completion of the demerger, all claim/ obligation/ liabilities of the policy contract shall be processed by Bharti AXA, as per the terms and conditions of the policy.<br>(ii) An option shall be provided to the policyholders of Bharti AXA for refund of pro-rate premium in case of cancellation of policy on account of the demerger.<br>(iii) The existing policyholders of Bharti AXA will continue to experience the same personalized working relationships, with quality of customer service that they have been accustomed to in the past.<br>(iv) There will be no change in the existing policy terms and conditions. All policies issued under Bharti AXA name shall remain so till expiry and will not require any amendment due to the proposed demerger transaction. The policyholders will have access to product suites of both ICICI Lombard and Bharti AXA. In case the policyholder wishes to switch to a new product, he/ she may do so, subject to terms and conditions as may be applicable.<br>(v) The policyholders of Bharti AXA and ICICI Lombard will be given a suitable option to port their policies wherever portability is allowed. |

The key terms of the Scheme set out above should be read in conjunction with, and is subject to the terms and conditions specified in the Scheme.

The Scheme is subject to various conditions precedent (as specified therein), including the approval of the Mumbai Bench of the Honourable National Company Law Tribunal, approval of creditors and shareholders of both Bharti AXA and ICICI Lombard and final approval of IRDAI for the demerger.

Date: November 30, 2020
Place: Mumbai

For **ICICI Lombard General Insurance Company Ltd.**
*Sd/-*

Adfactors 600

## కథ కంచికే..

(మొదటిపేజీ తరువాయి)

తమకు ఏ రాష్ట్రం నుంచీ ఎలాంటి ప్రతిపాదనా రాలేదని సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి దేవాసిస్ పాది తెలిపారు. ఈ పథకం కింద వ్యవసాయ విక్రయ కేంద్రాలను వ్యవసాయ మార్కెట్లుగా మార్చలేదనీ, అభివృద్ధి చేయలేదని వ్యవసాయ మంత్రిత్వ శాఖ సైతం ధ్రువీకరించింది. "వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు సంబంధించినంతవరకు, గ్రామీణ వ్యవసాయ విక్రయ కేంద్రాలు అభివద్ధి చేయలేదు, అప్‌గ్రేడ్ చేయలేదు' అని వ్యవసాయ శాఖ మార్కెటింగ్ విభాగంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఆశిష్ బాగ్డే ఆర్టీఐ సమాధానంలో పేర్కొన్నారు.

**సమస్యాత్మకంగా..**

ఈ పథకం రూపకల్పనే సమస్యాత్మకంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఫండ్ కింద రుణాలు అందించడానికి కేంద్రం పెట్టిన నిబంధనలే ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇది కేవలం ప్రచార జిమ్మిక్. ఈ పథకం అమలు చేయలేని విధంగా రూపొందించబడిందని వ్యవసాయ రంగ నిపుణులు విమర్శించారు. వ్యవసాయ మార్కెట్లు లేకపోవటంతో రైతులు తమ ఉత్పత్తులను స్థానిక ఏజెంట్లు, వ్యాపారులకు విక్రయించవలసి వస్తుంది. కనీస మద్దతు ధర కన్నా చాలా తక్కువ ధరలకు ఉత్పత్తులకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.

**స్వామినాథన్ సిఫారసు ఏం చెబుతున్నది?**

రైతులందరికీ సరసమైన ధరలను అందించేందుకు 80 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యవసాయ మార్కెట్లను నిర్మించాలని 2006లో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతత్వంలో ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ సిఫారసు చేసింది. అవి రైతులకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. మార్చి 31, 2017 నాటికి దేశంలో మొత్తం మొత్తం 6,630 ఏపీఎంసీలు ఉన్నాయి. 2016 రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు ఏర్పాటు చేసిన అశోక్ దల్వాయి నేతత్వంలోని కమిటీ దేశ వ్యాప్తంగా 22వేల గ్రామ విక్రయ కేంద్రాలను వ్యవసాయ మార్కెట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని సిఫారసు చేసింది. గ్రామ స్థాయిలో ఉన్న ఈ వ్యవసాయ మార్కెట్లు రైతులందరికీ అందుబాటులో ఉండాలని సూచించింది. ఈ పథకం కింద, సరిహద్దు గోడలు, రోడ్లు, పార్కింగ్ స్థలాలు, విద్యుత్ వ్యవస్థ, కొనుగోలు-అమ్మకం కోసం నిర్దేశించిన ప్రాంతాలు, కోల్డ్ స్టోరేజ్, పారిశుధ్యం, విశ్రాంత గది, తాగునీరు వంటి పనులను వ్యవసాయ కేంద్రాల్లో చేపట్టాలి. అయితే, ఈ పథకం ఇంకా ప్రారంభదశను కూడా దాటలేదని అధికారపత్రాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి లోక్‌సభలో సమర్పించిన గణాంకాల ప్రకారం... 750 గ్రామీణ విక్రయ కేంద్రాల్లో మాత్రమే పనులు ప్రారంభించబడ్డాయి, వాటిలో 438 మాత్రమే పూర్తయ్యాయి. పాత పథకాలను గాలికొదిలేసి... కొత్త చట్టాల ద్వారా కనీస మద్దతు ధరలను అందించే వ్యవస్థీకత వ్యవస్థను నాశనం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రైతు సంఘం విమర్శిస్తున్నాయి. ఈ చట్టం అమలు చేస్తే, రైతులు వ్యాపారుల దయతో బతికే పరిస్థితి వస్తుందని ఆరోపిస్తున్నాయి.

## రూ.1000 కోట్ల మందు తాగింద్రు

- వారం వ్యవధిలోనే
- జీహెచ్ఎంసీ ఎన్నికలా..మజాకా

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మద్యం ప్రియుల హడావిడి అంతా ఇంతా కాదు. ఒకటి కాదు..రెండు కాదు..అక్షరాల వెయ్యి కోట్ల రూపాయల మద్యాన్ని వారం రోజుల్లో లాంగించేశారు. ఓటు ఎక్కడ మిస్సు అవుతుందో అన్న బెంగతో సిట్టింగ్‌లు పెట్టలేక అభ్యర్థులు తలలు పట్టుకున్నారు. ఇప్పుడు కాకపోతే ఇకెప్పుడు దొరుకుతారు కాబోలు అనుకున్నారో ఏమోగానీ సీసాలకు సీసాలు లాంగించి అభ్యర్థుల గుండెలు అదిరిపోయేలా చేశారు. మరోపక్క జీహెచ్ఎంసీ పోరు రాష్ట్ర ప్రభుత్వానికి కాసుల పంటను పండించింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక గ్రేటర్ పరిధిలో మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగినట్టు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. బల్దియా పోరులో రాజకీయ పార్టీల ప్రచారాలు ఊపందుకున్నాక మద్యానికి గిరాకీ విపరీతంగా పెరిగింది. ఈక్రమంలో ఈ నెల 23న రూ.135 కోట్లు, 24న రూ.107 కోట్లు, 25న రూ.102 కోట్లు, 26న రూ.158 కోట్లు, 27న రూ.170 కోట్లు, 28న రూ.176 కోట్లు, 29న రూ.108 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. జీహెచ్ఎంసీ ఎన్నికల దృష్ట్యా మద్యం అమ్మకాలు భారీగా పెరిగినట్టు పైగణాంకాలే వెల్లడిస్తున్నాయి. సాధారణ రోజుల్లో విక్రయాల కంటే 40శాతం అధికంగా జరిగినట్టు అధికారులు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి రోజుకు వందకోట్ల రూపాయలకుపైగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది రాష్ట్రంలో ఇప్పటిదాకా రూ.2,567 కోట్ల మద్యం విక్రయాలు జరుగగా, గతేడాదితో పోల్చితే దాదాపు రూ.500 కోట్లు అదనమని అబ్కారీ శాఖ వెల్లడించింది. రంగారెడ్డి జిల్లాలో రూ.317కోట్లు, మేడ్చల్ జిల్లాలో రూ. 42 కోట్లు, మెదక్ జిల్లాలో రూ.100 కోట్ల అమ్మకాలు జరిగాయి. బల్దియా ఫలితాల అనంతరం రెండు రోజుల పాటు కూడా మద్యం విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

**మద్యం అమ్మినా, కొన్నా జైలుకే**

గ్రేటర్‌లో ఎన్నికల ప్రచారం ముగిసింది. మంగళవారం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం నుంచి 'డ్రై డే' (మద్యం విక్రయాలపై నిషేదం) అమల్లోకి వచ్చింది. దీంతో మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు గ్రేటర్‌లో మద్యం షాపులు మూసిఉంచుతారు. దీనిని ఆసరాగా చేసుకుని ఎవరైన నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపట్టినా, సరఫరా చేసినా ఇతర ప్రాంతాల నుంచి గ్రేటర్‌లోకి మద్యంను తీసుకువచ్చినా వారికి జైలుశిక్ష తప్పదని ఆబ్కారీ శాఖ అధికారులు హెచ్చరించారు. లైసెన్స్‌లు (వైన్ షాపుల నిర్వాహకులు లేదా బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులు) ఎవరైనా ఈ డ్రై డేస్‌లో మద్యం విక్రయాలు చేపడితే వారి లైసెన్స్‌ను రద్దుచేసి ఎన్నికల కమిషన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# అంతా సిద్ధం

## నేడే జీహెచ్ఎంసీ పోలింగ్

- ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు
- 150 వార్డుల్లో.. 1,122 మంది అభ్యర్థులు
- ఓటర్లు 74,67,256 మంది
- పోలింగ్ కేంద్రాలు 9,101
- జీహెచ్ఎంసీకి మూడో సాధారణ ఎన్నికలు

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముఖ్యమైన ఘట్టం మంగళవారం పూర్తికానుంది. పోలింగ్‌కు జీహెచ్ఎంసీ అధికారులు అంతా సిద్ధం చేశారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది. 6గంటల వరకు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ప్రతి ఒక్కరూ ఓటేసేవిధంగా సంబంధిత ప్రిసైడింగ్ ఆఫీసర్ చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. అయితే 100శాతం ఓటరు స్లిప్‌లు పంపిణీ చేశామని రాష్ట్ర ఎన్నికల సంఘం, జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. కాని క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. చాలా ప్రాంతాల్లో బస్తీలీడర్, కాలనీ నాయకులకు ఓటరు స్లిప్‌లను అందజేశారు తప్ప ఓటరుకు ఇవ్వలేదని రాంనగర్, ముషీరాబాద్, బాగ్‌లింగంపల్లిలోని పలువురు ఓటర్లు చెబుతున్నారు. పాత మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ (ఎంసీహెచ్)లో 12 శివారు మున్సిపాలిటీలను కలిపి 2007లో జీహెచ్ఎంసీగా ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఇదీ మూడో సాధారణ ఎన్నికలు కావడం విశేషం. 2009, 2016లో ఈవీఎంలతో ఎన్నికలు నిర్వహించగా.. ప్రస్తుతం బ్యాలెట్ పేపర్‌తో నిర్వహిస్తున్నారు.



**150వార్డులు..1,122 మంది అభ్యర్థులు**

జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డులకుగాను 1,122 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. జంగమ్మెట్ వార్డులో అత్యధికంగా 20 మంది, ఉప్పల్, బార్కాస్, నవసాహెబ్‌కుంట, టోలిచౌకి, జీడిమెట్ల వార్డుల్లో అత్యల్పంగా ముగ్గురు అభ్యర్థుల చొప్పున పోటీచేస్తున్నారు. టీఆర్ఎస్ 150, బీజేపీ 149, కాంగ్రెస్ 146, సీపీఐ 17, సీపీఐ(ఎం) 12, టీడీపీ 106, ఎంఐఎం 51, రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థులు 76, స్వతంత్రులు 415 బరిలో ఉన్నారు. కాగా, 74,67,256 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 38,89,637, స్త్రీలు 35,76,941, ఇతరులు 678 మంది ఉన్నారు. వారిలో అత్యధికంగా మైలార్‌దేవ్‌పల్లి, అత్యల్పంగా రామచంద్రపురం వార్డులో ఉన్నారు. 9,101 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. అత్యధికంగా పోలింగ్ కేం ద్రాలున్న వార్డు కొండాపూర్, అత్యల్పంగా రామచంద్రపురం. పోలింగ్ ప్రారంభం కావడానికి ముందుగానే కేంద్రాన్ని శానిటైజ్ చేయనున్నారు. పోలింగ్‌కు 81,88,686 బ్యాలెట్ పేపర్లను ముద్రించారు. 28,683 బ్యాలెట్ బాక్సులు కేటాయించారు.

**పోలింగ్ ఉదయం 7గంటల నుంచి..**

డిసెంబర్ 1వ తేదీన పోలింగ్ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది.ఉదయం 5:30 వరకు ఎన్నికల సిబ్బంది సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి. 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లు హాజరుకావాలి. 6 నుంచి 6:15 గంటల మధ్య మాక్ పోలింగ్ జరుగుతుంది. 6:55 గంటలకు బ్యాలెట్ బాక్స్‌ల సీల్ తీయనున్నారు. 7గంటలకు పోలింగ్ ప్రారంభమవుతోంది. కరోనా పాజిటివ్ ఉండి పోస్టల్ బ్యాలెట్ పొందలేని ఓటర్లకు ప్రత్యేక లైన్ ద్వారా ఓటువేసే అవకాశం కల్పించారు. ఓటరు గుర్తింపు కార్డులేని ఓటర్లకు ఎంపిక చేసిన 21 ఇతర గుర్తింపు కార్డులు ఉంటే ఓటెయ్యడానికి అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయనున్నారు.

**పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది**

ఇప్పటికే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది బ్యాలెట్ బాక్సులతో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు చొప్పున 48వేల మంది సిబ్బందిని ఎన్నికల సంఘం నియమించింది. 36వేల సిబ్బందిని 2,671వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. సున్నితమైన, అతి సున్నితమైన, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో లైవ్ వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు.



# రైతాంగ పోరాటానికి మద్దతుగా 3న రాస్తారోకోలు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఢిల్లీలో రైతాంగ పోరాటంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయోగించిన నిర్బంధాన్ని, దమనకాండను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. రైతాంగ పోరాటానికి మద్దతుగా ఈనెల 3న దేశవ్యాప్తంగా గంటపాటు రాస్తారోకోలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి అధ్యక్షతన ఆ పార్టీ రాష్ట్ర విస్తృత సమావేశం ఆన్‌లైన్‌లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3 నుంచి 10 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఢిల్లీలో జరిగిన రైతాంగ పోరాటం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిందన్నారు. వారికి ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. రైతు పోరాటాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకునే దాకా పోరాటం చేయాలన్నారు. ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లతో నిరసనను చేపట్టాలని సూచించారు. బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటంలో సీఎం కేసీఆర్ కలిసి రావాలని కోరారు. వ్యవసాయ చట్టాలను టీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనేక ఆటంకాలు, నిర్బంధం ప్రయోగించినా ఢిల్లీలో రైతాంగ పోరాటం సమరశీలంగా జరిగిందన్నారు. ఢిల్లీలో చలితీవ్రత ఎక్కువగా ఉన్నా అమానవీయంగా రైతులపై పోలీసులు వాటర్‌కేనన్‌లు ఉపయోగించారని విమర్శించారు. గతనెల 26న కార్మికుల సమ్మె, 26,27 తేదీల్లో జరిగిన గ్రామీణ బంద్‌లో కార్మికులు, కర్షకులు ఏకతాటి మీదికి వచ్చి ఆర్థిక కోర్కెల కోసం కాకుండా రాజకీయ డిమాండ్లు పరిష్కరించాలని కేంద్రంపై ఒత్తిడి పెంచారని గుర్తు చేశారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలనీ, కార్మిక చట్టాల సవరణను ఉపసంహరించాలన్న డిమాండ్‌తోపాటు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు పోరాటం చేశారని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబించినా, ఉద్యోగాలు కల్పించకపోయినా, ధరలు తగ్గించకపోయినా, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మినా ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు. పాకిస్తాన్ వ్యతిరేక, మతోన్మాద ఎజెండాతో బీజేపీ గెలుస్తున్నదని వివరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, నిరుద్యోగం, ఆహార భద్రత, పేదరికం వంటి అంశాలపై బీజేపీ ఎప్పుడూ దృష్టి కేంద్రీకరించలేదని చెప్పారు. ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన వీర్ సావర్కర్, హెగ్డేవర్ ఉన్న కాలంలోనూ గుళ్లు కట్టం, మసీదులు కూల్చడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం, ఉన్మాదాన్ని పెంచడంపైనే దృష్టి సారించారని గుర్తు చేశారు. దేశభక్తి, జాతీయత, మతోన్మాదం పెంచి 2019 సాధారణ ఎన్నికల్లో బీజేపీ మళ్లీ గెలిచిందని చెప్పారు. గెలిచాక అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారంపై కాకుండా ఆర్టికల్ 370 రద్దు, రామమందిరం నిర్మాణం, త్రిపుల్ తలాక్, దళితులు, క్రిస్టియన్లపై దాడులు, లవ్ జీహాద్ వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించిందని వివరించారు. అంతర్జాతీయంగా నయాఉదారవాద విధానాలపై తీవ్ర వ్యతిరేకత వస్తోందన్నారు. ఆర్థికాభివృద్ధి ఆగితే ప్రజల్లో వ్యతిరేకత పెల్లుబుకుతుందని చెప్పారు. పిల్లల చదువులు, వైద్యం, జీవనం ఇలా అనేక సమస్యలు ముందుకొచ్చినపుడు ఆర్థిక జీవితం చిన్నాభిన్నం అయినపుడు ప్రజలు రోడ్లపైకి వస్తారని అన్నారు. మతోన్మాద ఎజెండా కొంత వరకే పనిచేస్తుందనీ చెప్పారు. వ్యవసాయం ప్రమాదంలో పడుతుందన్న అభిప్రాయంతో రైతులు పెద్దఎత్తున కదిలారని వివరించారు. నయా ఉదారవాద విధానాలను నికరంగా వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల పట్ల ఆదరణ పెరుగుతుందని అన్నారు.

# మోడీ సర్కారుపై రైతుల యుద్ధం

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

మోడీ సర్కారుపై రైతులు తమ పోరాటంతో యుద్ధం ప్రకటించారనీ, నూతన వ్యవసాయక, విద్యుత్ సవరణ చట్టాలను రద్దుచేయకపోతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పతనం తప్పదని వామపక్ష నేతలు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం రైతులను వంచించే మాటలను విడనాడి స్వామినాథన్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పోరాటం దేశవ్యాప్తంగా విస్తరించబోతున్నదన్నారు. ఢిల్లీ, హర్యానాలలో రైతులపై పాలక వర్గం చేయిస్తున్న దాడులకు నిరసనగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద అఖిల భారత రైతు పోరాట సమన్వయ కమిటీ(ఏఐకేఎస్‌సీసీ) ఆధ్వర్యంలో ధర్నాను సోమవారం నిర్వహించారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..కార్పొరేట్లకు లబ్ది చేకూర్చేందుకు మన దేశాన్ని ప్రధాని మోడీ ఒక ప్రయోగశాలగా మార్చారని విమర్శించారు. పెద్దనోట్ల రద్దుతో పేదల బతుకులను ఛిద్రం చేశారనీ, జీఎస్టీతో రాష్ట్రాల హక్కులను హరించారని చెప్పారు. నూతన వ్యవసాయక చట్టాలు రైతులను ఆత్మహత్యల వైపు నెట్టేలా ఉన్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గతంలో ఉన్న పాలేరు, జీతగాళ్ల వ్యవస్థను మోడీ సర్కారు మళ్లీ తేబోతున్నదని విమర్శించారు. స్వేచ్ఛావాణిజ్యం పేరుతో రైతులను, వ్యవసాయ అనుబంధరంగాలపై ఆధారపడి బతికేవారిని నట్టేట ముచ్చుతున్నదన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ రద్దు సామాన్యులకు తీరని నష్టమన్నారు. మోడీ సర్కారు ప్రశ్నించేవారిపై దాడులకు పాల్పడుతున్నదనీ, పౌరహక్కులకు భంగం కలిగిస్తున్నదని విమర్శించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రైతులు తమ పోరాటాన్ని ఆపొద్దని కోరారు. వ్యవసాయ సంక్షోభాన్ని గటెక్కిస్తాం...మద్దతు ధర కట్టిస్తాం..అతివృష్టి, అనావృష్టివల్ల నష్టపోయే రైతులను పంటలబీమాతో ఆదుకుంటామని చెప్పి గద్దెనెక్కిన మోడీ సర్కారు నేడు వ్యవసాయ రంగాన్నే కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని విమర్శించారు. మోడీ సర్కారు వచ్చాక మద్దతు ధర దక్కక రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయనీ, అవన్నీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ప్రతిరోజూ రైతులు ధర్నాలు చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన చట్టాలన్నీ దేశప్రజానీకానికి నష్టం చేకూర్చేయన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, ఆదివాసీ, గిరిజన సంఘం నేత బండారు రవి, ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు బాలరాజు, బోస్(ఏఐటీయూసీ), ఎం.శ్రీనివాస్(ఐఎఫ్‌టీయూ), ఎస్ఎల్ పద్మ(ఐఎఫ్‌టీయూ), ఎస్.రమ, వంగూరి రాములు(సీఐటీయూ), సంధ్య(పీఓడబ్ల్యూ), రాయల రమ, జ్యోతి (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ), స్కైలాబ్‌బాబు(కేవీపీఎస్), శోభన్ (తెలంగాణ రైతు సంఘం), నాగరాజు(ఎస్ఎఫ్ఐ), నాగేశ్వర్‌రావు(పీడీఎస్‌యూ), రవీందర్(వృత్తిదారుల సంఘం), అనిల్, వలిఉల్లాఖాద్రి(ఏఐవైఎఫ్), తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అసెంబ్లీలో లొల్లి

**అమరావతి:** ఏపీ శాసనసభ సమావేశాల్లో సోమవారం నుంచి షురూ అయ్యాయి. సమాబ వేశంలో తుపాను పరిహారంపై జరిగిన చర్చలో టీడీపీ ఎమ్మెల్యే సభ్యుడు నిమ్మల రామానాయుడు చేసిన ఆరోపణలపై ఆ రాష్ట్ర సీఎం జగన్ సమాధానమిచ్చారు. దానిపై మాట్లాడేందుకు చంద్రబాబు యత్నించగా వైసీపీ సభ్యులు అడ్డుతగిలారు. దీనిపై ప్రతిపక్ష నేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ..సహచర సభ్యులతో కలిసి స్పీకర్ పోడియం ముందు బైటాయించారు. దీనిపై సీఎం జగన్ మాట్లాడుతూ చంద్రబాబు కావాలనే పోడియం ఎదుట బైటాయించారనీ.. రౌడీయిజం చేస్తున్నారంటూ అనటంతో...సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జగన్ సర్కార్‌కు అనుకూల,వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లింది. స్పీకర్ తమ్మినేని సీతారామ్ ప్రతిపక్ష నేత చంద్రబాబు సహ ఆ పార్టీకి చెందిన 12 మందిని సస్పెండ్ చేశారు.

**GATI** **GATI LIMITED**
CIN: L63011TG1995PLC020121
Regd. Office: Plot No. 20, Survey No. 12, Kothaguda, Kondapur, Hyderabad - 500 084
Tel: +91-040-7120 4284, Fax: +91-040-2311 2318,
Email id: investor.services@gati.com, Website: www.gati.com

**వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు (ఓఎవిఎం) ద్వారా 25వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించుటకు సంబంధించిన సమాచారం**

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 25వ ఏజియం నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార సమీక్షకు, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ సర్క్యులర్")చే జారీచేయబడిన సర్క్యులర్ తేది మే 12, 2020 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ సర్క్యులర్")చే జారీచేయబడిన తేది ఏప్రిల్ 8, 2020, ఏప్రిల్ 13, 2020 మరియు మే 5, 2020 నాటి సాధారణ సర్క్యులర్స్‌తో చదువబడే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 క్రింద రూపొందించిన రూల్స్ మరియు కంపెనీల చట్టం, 2013(ది యాక్ట్) యొక్క ఇతర అన్ని న ఇయమాలననుసరించి, ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరులేకుండా విసి/ ఓఎవిఎం ద్వారా, సోమవారం, డిసెంబర్ 28, 2020న మ.3:00గం.లకు (భా.కా.ప్ర) కంపెనీ యొక్క 25వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజియం") నిర్వహించబడుతుంది. విసి/ఓఎవిఎం సదుపాయం ద్వారా సమావేశానికి హాజరగుచున్న సభ్యులను చట్టం యొక్క సెక్షన్ 103 క్రింద ఖోరం యొక్క రికన్ నిమిత్తం లెక్కలోకి తీసుకోబడుతుంది. తదుపరి,ఈ ఏజియం వద్ద సభ్యులు హాజరగుటకు మరియు ఓటువేయుటకు ఒక ప్రాక్సీని నియమించు సదుపాయం అందుబాటులో ఉంటుంది.

పై సర్క్యులర్స్‌తో అనుసరించి, ఆర్థిక సం॥ 2019-20 కొరకు 25వ ఏజియం యొక్క నోటీసు మరియు వార్షిక రిపోర్టులను, డిపాజిటరీ పార్టిసిపెంట్/కంపెనీతో ఎవరి ఇమెయిల్ అడ్రెసెస్ ఐతే ఎలక్ట్రానిక్‌గా రిజిస్టరుచేయబడినదో అట్టి సభ్యులందరికీ పంపబడినవి మరియు అవి కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gati.com పై, స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్, బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com వద్ద, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com వద్ద మరియు www.evoting.nsdl.com వద్ద నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) ద్వారా సమకూర్చబడిన ఇ-ఓటింగ్ సదుపాయం యొక్క వెబ్‌సైట్ పై కూడా అందుబాటులో ఉంటాయి.

**రిజిస్టరింగ్/అప్‌డేటింగ్ ఇ-మెయిల్ అడ్రసెస్ విధానం:**

కంపెనీతో వారి ఇమెయిల్ అడ్రసెస్ రిజిస్టర్/అప్‌డేట్‌చేసుకోని ఎవరైనా మరియు భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా., ఫోలియో నం. మరియు సభ్యుని పేరు కలిగియున్న వారి దిగువ పేర్కొన్న చిరునామా వద్ద లింక్ ఇంటిమె ఇండియా లిమిటెడ్ (ఆర్‌టిఏ)కు సంతకంచేసిన అభ్యర్థన పంపుట ద్వారా లేదా investor.services@gati.com వద్ద మిస్ టి.ఎస్.మహారాణి, కంపెనీ సెక్రటరీకి ఇ-మెయిల్ పంపుట ద్వారా కూడా వారి ఇమెయిల్ అడ్రసెసను రిజిస్టర్/అప్‌డేట్‌చేసుకోవలసిందిగా కోరబడుచున్నది. డిమెటీరియలైజ్డ్ విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులును వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రసెసను రిజిస్టర్/అప్‌డేట్‌చేసుకోవలసిందిగా కోరబడుచున్నది.

**ఏజియం వద్ద ఓటింగ్ విధానం:**

ఏజియం యొక్క నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపారం పై రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఏజియం కాలవ్యవధిలో ఇ-ఓటింగ్ ద్వారా వారు ఓటువేయుటకు సభ్యులకు అవకాశం ఇవ్వబడుచున్నది.

డిమెటీరియలైజ్డ్ విధానం, భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న మరియు రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఏజియం కాలవ్యవధిలో ఇ-ఓటింగ్ కొరకు వివరణాత్మక సూచనలతోపాటు ఏజియం సమాచార ప్రకటనలో సభ్యులచే వారి ఇమెయిల్ అడ్రసెస్ రిజిస్టర్‌చేసుకోని సభ్యుల కొరకు ఇ-ఓటింగ్ విధానం ఇవ్వబడినది. రిమోట్ ఇ-ఓటింగ్ కాలవ్యవధి బుధవారం, డిసెంబర్ 23, 2020న ఉ.09:00గం.లకు ప్రారంభమగును మరియు ఆదివారం, డిసెంబర్ 27, 2020న సా.05:00గం.లకు ముగించబడుతుంది. ఈ కాలవ్యవధిలో కటాఫ్ తేదీ అనగా.,సోమవారం, డిసెంబర్ 21, 2020 నాటికి భౌతిక రూపంలో లేదా డిమెటీరియలైజ్డ్ రూపంలో కాని వాటాలు కలిగియున్న కంపెనీ యొక్క సభ్యులు ఎలక్ట్రానిక్‌గా వారి ఓటును వేయవచ్చును. సభ్యునిచేత తీర్మానంపై ఒక సారి ఓటువేయబడిన తరువాత దానిని తిరిగి మార్చుకోలేరు.

విసి లేదా ఓఎవిఎం ద్వారా ఏజియంలో ఎవరైతే సభ్యులు హాజరవదలచిన మరియు ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం ద్వారా వారి ఓట్లువేయని సభ్యులు ఏజియం కాలవ్యవధిలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటువేయుటకు అర్హత కలిగియుంటారు. ఎవరైతే, ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓట్లువేసిన సభ్యులు, ఏజియంకు హాజరవచ్చును కాని సమావేశంలో తిరిగి ఓటువేయుటకు అనుమతించబడరు.

ఈ పై సమాచారం ఎంసిఏ సర్క్యులర్స్ మరియు సెబీ సర్క్యులర్‌తో అనుసరించి మరియు కంపెనీ యొక్క సభ్యులందరి ప్రయోజనం మరియు సమాచారం కొరకు జారీచేయబడినది.

ఈ సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gati.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్, బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com వద్ద మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com వద్ద కూడా అందుబాటులో ఉంటుంది.

సభ్యులు దిగువ పేర్కొన్న చిరునామా వద్ద కంపెనీ యొక్క ఆర్‌టిఏను సంప్రదించవచ్చును:

**లింక్ ఇంటైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**
(యూనిట్: గతి లిమిటెడ్)
సి-101, 247పార్క్, ఎల్.బి.ఎస్.మార్గ్,
విఖ్రోలి (వెస్ట్), ముంబయి-400 083
మహారాష్ట్ర
టెలి.నం: 18003454001
ఇ-మెయిల్:rnt.helpdesk@linkintime.co.in

For GATI LIMITED
సం/-
టి.ఎస్.మహారాణి
కంపెనీ సెక్రటరీ
M. No. F8069

ప్రదేశం: హైదరాబాద్
తేది: నవంబర్ 30, 2020

# అంతుచిక్కని లెక్కలు..!

(మొదటిపేజీ తరువాయి)

(క్యూ2)లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) మైనస్ 7.5 శాతం పతనమైందని శుక్రవారం కేంద్ర ప్రభుత్వం గణాంకాల శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంతక్రితం జూన్ త్రైమాసికం(క్యూ1)లో జీడీపీ ఏకంగా 23.9 శాతం క్షీణించింది. 2020 జూన్ త్రైమాసికంలో తయారీ రంగం మైనస్ 39 శాతం పతనాన్ని చవి చూడగా.. క్రితం క్యూ2లో ఈ రంగం అనూహ్యంగా 0.6 శాతం పె రుగుదలను నమోదు చేసింది. మైనస్ 40 శాతం చేరువలో ఉన్న తయారీ రంగం ఒకే సారి ఏకంగా సానుకూల వృద్ధిని నమోదు చేసిందన్న గణంకాలు తమను విస్మయానికి గురి చేస్తున్నాయని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. "కరోనా సంక్షోభానికి ముందే ఈ రంగం ఒత్తిడిలో ఉండగా.. లాక్‌డౌన్ నిబంధనలతో పూర్తిగా డీలా పడింది. దేశంలోనే కోట్లాది ఉద్యోగాలు పోయాయి. దాదాపుగా అన్ని రంగాల్లో వేతన కోతలు విధించబడ్డాయి. దీంతో ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోయింది. ఇలాంటి ప్రతికూల సమయంలో తయార రంగానికి ఎక్కడ లేని జీవసత్వాలు ఎలా వచ్చాయి" అని నిపుణులు ఆలోచనల్లో పడ్డారు. జూన్ త్రై మాసికంలో పారిశ్రామిక రంగం ఏకంగా మైనస్ 38 శాతం పతనాన్ని చవి చూ డగా.. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలోనూ 2.1 శాతం ప్రతికూల వృద్ధిని నమో దు చేసింది. పారిశ్రామిక రంగం మైనస్ వృద్ధి రేటును చవి చూడగా.. తయారీ రంగం మాత్రం సానుకూల పెరుగుదలను నమోదు చేయడం గమనార్హం.

గత వారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీడీపీ గణంకాలు తమను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయని ఎస్బీఐ (గ్రూపు రీసెర్చ్) విభాగం ఆర్థిక నిపుణులు సౌమ్య క్రాంతి ఘోష్ అన్నారు. అందులోనూ ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో తయారీ రంగం భారీగా పెరగడం విస్మయానికి గురి చేసిందన్నారు. క్యూ1లో భారీగా పత నమైన తయారీ రంగం అమాంతంగా పెరగడం అర్థం కాని అంశమన్నారు. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికం (జులై-ఆగస్టు-సెప్టెంబర్)లో మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో తయారీ రంగం 6.7 శాతం క్షీణించిందనీ.. ఇదే సమయంలో జీడీపీలో తయారీ రంగం వాస్తవ విలువ 0.6 శాతం ఎలా పెరిగిందో అర్థం కాని అంశమన్నారు.

ద్వితీయ త్రైమాసికంలో తయారీ రంగం అనూహ్యంగా ఎలా పెరిగిందో స్పష్టత లేదని ఇక్రా రేటింగ్ ఏజెన్సీ ప్రిన్సిపల్ ఎకనామిస్ట్ అదితి నయ్యర్ అన్నారు. జీడీపీ గణంకాల్లో అనేకాంశాలు ప్రతిభింబించడం లేదన్నారు. తయారీ రంగ ఉత్పత్తులు ఇప్పటికీ సరఫరాలో తగ్గుదలను ఎదుర్కొంటున్నాయని.. అయినా సానుకూల వృద్ధిని చూపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ ప్రిన్సిపల్ ఎకనామిస్ట్ సునీల్ కుమార్ సిన్హా అన్నారు. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో వ్యవసాయం, అడవులు, మత్సశాఖ రంగాలు 3.4 శాతం మేర వృద్ధిని కనబర్చాయి. మరోవైపు వాణిజ్యం, హోటళ్ల ఏకంగా మైనస్ 15 శాతం పతనాన్ని చవి చూశాయి. రక్షణ, ఇతర రంగాలు 12 శాతం ప్రతికూల వృద్ధిని ఎదుర్కొన్నాయి. విత్త, రియల్ ఎస్టేట్, నైపుణ్య సర్వీసుల రంగాలు మైనస్ 8.1 శాతం పడిపోయాయి. ప్రపంచంలోనే 24 ప్రధాన దేశాల ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే భారత జీడీపీ అత్యంత పేలవంగా ఉందని అనేక రిపోర్ట్‌లు పేర్కొన్నాయి.

## భవిష్యతు మరింత పేలవం : ప్రణాబ్ సేన్

సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో తయారీ రంగం అనూహ్యంగా 0.6 శాతం పెరగడం పట్ల ఆర్థిక గణంకాల శాఖ మాజీ ముఖ్య అ ధికారి ప్రణబ్ సేన్ విస్మయం వ్యక్తం చేశారు. ఈ రంగం క్షీణిస్తే పెరిగినట్టు చూపించారని విమర్శించారు. ప్రస్తుత డిసెంబర్‌తో ముగిసే త్రైమాసికంలోనూ తయారీరంగం ప్రతికూల వృద్ధిని చవి చూడనుందన్నారు. సేన్ ప్రస్తుతం ఇంటర్నేషనల్ గ్రోత్ సెంటర్ డైరెక్టర్‌గా, ప్రభుత్వ స్టాండింగ్ కమిటీ ఆన్ ఎక నా మిక్స్ స్టాటిస్టిక్స్ చైర్మెన్‌గా ఉన్నారు. క్యూ2తో పోల్చితే మూడో త్రైమాసికంలో జీడీపీ మరింత పడిపోయే అవకాశాలున్నాయన్నారు. మార్చితే ముగిసే త్రైమా సికంలోనూ ప్రతికూల గణంకాలే రావొచ్చన్నారు. పూర్తి ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 10 శాతం పైనే క్షీణించొచ్చని అంచనా వేశారు. వచ్చే నాలుగైదేండ్లు సగటున 5 శాతం వృద్ధితో సరిపెట్టుకోవాల్సిందేనన్నారు. 8-10 శాతాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ చేరుకోలేమన్నారు. అలాగని 6-7 శాతం వృద్ధి కూడా సాధించలేమన్నారు.

## రెండేండ్లు బ్యాంక్‌లకు కష్టకాలమే

(మొదటిపేజీ తరువాయి)

సవాల్‌గా మారిందని పేర్కొంది. 2021లో బ్యాంక్‌ల భవిష్యత్తు ప్రతికూలం గా ఉండబోతుందని అంచనా వేసింది. అయితే బీమా కంపెనీల పరిస్థితి మాత్రం స్థిరంగా ఉండొచ్చని పేర్కొంది. భారత్ లోని అనేక బ్యాంక్‌లు మొండి బాకీల ఒత్తిడికి గురి కానున్నాయని తెలిపింది.

## సీఎం, సీపీలపై రూ.100 కోట్ల పరువునష్టం కేసు : వివేక్

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

తనపై తప్పుడు కేసులు బనాయించి తన పరువుకు నష్టం కలిగించిన విషయంలో సీఎం కేసీఆర్, సీపీ అంజనీ కుమార్‌పై వంద కోట్ల రూపాయల పరువు నష్టం కేసు వేసి నట్టు మాజీ ఎంపీ, బీజేపీ నేత వివేక్‌వెంకటస్వామి తెలిపారు.

**nfcl** **Nagarjuna Fertilizers and Chemicals Limited**
Nagarjuna Hills, Hyderabad - 500 082. Website: www.nagarjunafertilizers.com
CIN: L24129TG2006PLC076238

**30 సెప్టెంబర్, 2020తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ.లక్షల్లో)

| క్ర.స. | వివరాలు | స్టాండ్‌అలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన త్రైమాసికానికి | | ముగిసిన అర్ధ సం॥ | | ముగిసిన సం॥ | ముగిసిన త్రైమాసికానికి | | ముగిసిన అర్ధ సం॥ | | ముగిసిన సం॥ |
| | | 30/09/2020 ఆడిట్ చేయనివి | 30/09/2019 ఆడిట్ చేయనివి | 30/09/2020 ఆడిట్ చేయనివి | 30/09/2019 ఆడిట్ చేయనివి | 31/03/2020 ఆడిట్ చేసినవి | 30/09/2020 ఆడిట్ చేయనివి | 30/09/2019 ఆడిట్ చేయనివి | 30/09/2020 ఆడిట్ చేయనివి | 30/09/2019 ఆడిట్ చేయనివి | 31/03/2020 ఆడిట్ చేసినవి |
| 1. | ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర) | 28,722.84 | 49,002.18 | 75,447.43 | 84,316.02 | 173,349.82 | 28,722.99 | 49,002.41 | 75,447.81 | 84,316.46 | 173,351.02 |
| 2. | కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు) | (12,626.02) | (10,719.37) | (21,926.78) | (22,742.13) | (50,581.09) | (12,625.92) | (10,719.87) | (21,926.96) | (22,742.46) | (49,235.26) |
| 3. | పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | (26,708.02) | (10,719.37) | (36,008.78) | (22,742.13) | (50,581.09) | (26,707.92) | (10,719.87) | (36,008.96) | (22,742.46) | (49,235.26) |
| 4. | పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు తరువాత) | (22,494.54) | (9,956.63) | (31,027.65) | (21,274.02) | (47,235.05) | (22,494.44) | (9,957.13) | (31,027.83) | (21,274.35) | (45,889.22) |
| 5. | కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | (22,494.54) | (9,956.63) | (31,027.65) | (21,274.02) | (46,893.40) | (22,494.44) | (9,957.13) | (31,027.83) | (21,274.35) | (45,547.57) |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం | 5,980.65 | 5,980.65 | 5,980.65 | 5,980.65 | 5,980.65 | 5,980.65 | 5,980.65 | 5,980.65 | 5,980.65 | 5,980.65 |
| 7. | వాటా ఒక్కింటికి రాబడి (రూ. 1/- చొప్పున)(కొనసాగు మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) - బేసిక్ మరియు డైల్యూటెడ్: | (3.76) | (1.66) | (5.19) | (3.56) | (7.90) | (3.76) | (1.66) | (5.19) | (3.56) | (7.67) |

గమనిక : సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన సెప్టెంబర్ 30, 2020తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ వార్షికం ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. సదరు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా (www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.nagarjunafertilizers.comపై అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : నవంబర్ 30, 2020

సం/-
కె. రాహుల్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్